www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 14 | బుధవారం, 3 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 14 | WEDNESDAY, JUNE 3, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## పాలమూరు ప్రాజెక్టులకు రూ.47,130 కోట్లు అవసరం!

- అందులో 'పాలమూరు-రంగారెడ్డి' పనులకే రూ.40,600 కోట్లు..
- కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా తదితర ప్రాజెక్టులకు 6,530 కోట్లు
- రేపు, ఎల్లుండి ప్రాజెక్టులను సందర్శించనున్న సీఎం రేవంత్
- ఫాస్ట్ ట్రాక్ విధానంలో పాలమూరు ప్రాజెక్టుల పూర్తి: ఉత్తమ్

2

# అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో

## ప్రపంచానికే గేట్‌వేగా తెలంగాణ ఆ లక్ష్యం దిశగా సాగుతున్నాం..

- తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటే దానికి రాచబాట
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- రైతులను వ్యవసాయ ఆధారిత పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం
- కృష్ణా, గోదావరిపై ప్రాజెక్టులు పూర్తి చేస్తాం..
- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్ని పునరుద్ధరిస్తాం
- ఆర్థిక శక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు..
- 5 శాఖల్లో ఖాళీల భర్తీకి ఈ నెలలోనే నోటిఫికేషన్లు
- ఉద్యోగులకు బీమా, నగదు రహిత ఆరోగ్య పథకం.. రాష్ట్ర అవతరణ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి







హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 2: దేశంలోనే కాదు.. ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలనేది తన లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్ రాచబాటలా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉండాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమన్నారు. ఈ ఆర్థికవృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రైతులు, యువత, ఆడబిడ్డల ఆకాంక్షలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధన కోసం రెండున్నరేళ్లుగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు కేవలం పంటలు పండించటమే కాదు.. వ్యవసాయ ఆధారిత పారిశ్రామికవేత్తలుగా వారిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించామని సీఎం తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్నల సాగు, పశుసంపద, మత్స్యరంగం గణనీయమైన అభివృద్ధి సాధించాయని.. భవిష్యత్తులో రైతులు రాష్ట్రాన్ని సకల పంటల క్షేత్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు 2-3 రకాల పంటలసాగుకే పరిమితం కా కుండా నూనె గింజలు, పప్పుధాన్యాలు, కూర గాయలు పెద్ద ఎత్తున పండించాలని సూచిం చారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగిస్తూనే, సౌర శక్తితో నడిచే పంపుసెట్ల మిగతా 2లో..

# అవును.. ఇది మా అయ్య జాగీరే

- తెలంగాణ ప్రజల అయ్య జాగీరు..
- గద్దర్‌కు కారు కొనిచ్చానంటున్నడు
- పవన్ అహంకారంపై దళిత వర్గాలు ఆలోచన చేయాలి: మంత్రి పొన్నం
- పవన్ వ్యాఖ్యలతో రక్తం మరుగుతోంది
- ఇకపై ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వబోం: మంత్రి కోమటిరెడ్డి
- పవన్‌ను ఎవరో నడిపిస్తున్నారు: మహేశ్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 2: "మిస్టర్ పవన్ కళ్యాణ్.. అవును ఇది మా అయ్య జాగీరే. నాలుగు కోట్లమంది తెలంగాణ ప్రజల అయ్య జాగీరు. నీ అయ్య జాగీరేం కాదు! ఆంధ్రాలోనే నీకు దిక్కు లేదు. 2019 ఎన్నికల్లో నీ పార్టీకి డిపాజిట్లూ గల్లంతైంది. టీడీపీ, బీజేపీతో కలిసి పోటీ చేస్తే కానీ సీట్లు రాలేదు. అక్కడే ఏమీ చేయలేక పోతున్న నువ్వు ఇక్కడికి వచ్చి చేసేదేముంది?'' అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. గాంధీభవన్‌లో మంగళవారం ఆయన జడ్చర్ల ఎమ్మెల్యే మిగతా 2లో..

# తెలంగాణలో పోటీ చేస్తాం

- జీహెచ్ఎంసీతోపాటు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ..
- తెలంగాణలో పర్యటిస్తా.. ప్రజా సమస్యలపై మాట్లాడతా
- నన్ను అడుగు పెట్టనివ్వబోమనే బెదిరింపులకు భయపడను
- ప్రాంతీయ విద్వేషం ఉగ్రవాదం కంటే ప్రమాదకరం
- ఇది భారతదేశమా లేక పాలస్తీనానా!?.. పాకిస్థానా!?
- ఇలాంటి వాతావరణం దేశ సమగ్రతను దెబ్బతీస్తుంది
- బీఆర్ఎస్ అధినేత మహారాష్ట్ర, పంజాబ్‌ల్లో పర్యటించవచ్చు
- రాహుల్, ప్రియాంక గాంధీ వయనాడ్‌లో పోటీచేయొచ్చు
- పవన్ కల్యాణ్ మాత్రం తెలంగాణలో పర్యటించకూడదా!?
- కొన్ని పార్టీలు, సోషల్ మీడియా ముసుగులో విద్వేషం
- చెరువును కబ్జా చేశానని నిర్ధారిస్తే సర్కార్‌కు రాసిస్తా
- తెలంగాణ, ఏపీని కలిపే హైవేకు బూర్గుల పేరు పెట్టాలి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 2: "తెలంగాణలో జనసేన రాజకీయ కార్యకలాపాల గురించి ఇప్పటి వరకూ మాట్లాడలేదు. ఇప్పుడు చెబుతున్నా.. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ జనసేన పోటీ చేస్తుంది. పొత్తులతో వెళతామా.. ఒంటరిగా పోటీ చేస్తామా!? అనేది కాలం నిర్ణయిస్తుంది. ఎవరు కలిసొచ్చినా రాకున్నా.. ప్రజల కోసం పోరాడతాం. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అన్యాయాన్నీ ప్రశ్నిస్తాం'' అని జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పర్యటిస్తానని చెప్పారు. పదే పదే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం దేశ సమైక్యతకు మంచిది కాదని, ప్రాంతీయ విద్వేషం మిగతా 2లో..

# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

- పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత కెటిఆర్




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 2: తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆరఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు మిగతా 2లో..




## నిరుద్యోగులకు శుభవార్త

- 290 ఉద్యోగాలకు నోటిఫికేషన్




## రేపే కేరళకు నైరుతి

- నేడు, రేపు వానలు..




# తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

- అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఢిల్లీలో తెలంగాణ అవరతణ వేడుకల్లో నితిన్ నబీ

న్యూఢిల్లీ, జూన్2: తెలంగాణ అభివృద్ధి, సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలన్నది బీజేపీ సంకల్పం' అని బిజెపి జాతాయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. పీఎం కిసాన్ యోజన ,ముద్ర లోన్లు, జన్ ధన్ మిగతా 2లో.. ఖాతాలు అందించాం. మౌలిక వసతులు, రోడ్లు,

# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి..

(మొదటి పేజీ తరువాయి)

గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆరఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. 'పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. 2014, 2018 ఎన్నికల్లో బీఆరఎస్ ఒంటరిగానే విజయం సాధించిందని, 2023 ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపిస్తూ, ప్రస్తుతం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టే విధంగా పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ.. గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. 'వడ్డించిన విస్తరి లాంటి తెలంగాణను కుక్కలు చింపిన విస్తరిగా మార్చుతున్నారు' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ అన్నారు. అయితే ఈ పరిస్థితులు శాశ్వతం కాదని, 2028 డిసెంబర్‌లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మరోసారి బీఆరఎస్‌కు అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అవును.. ఇది మా అయ్య జాగీరే

(మొదటి పేజీ తరువాయి)

అనిరుధ్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. గద్దర్‌కు తాను కారు కొనిచ్చానని పవన్ కల్యాణ్ చెబుతున్నారని.. ఆయన అహంకారంపై రాష్ట్రంలోని దళిత వర్గాలు ఆలోచన చేయాలని పొన్నంపేర్కొన్నారు. ఏ అహంకారానికి, ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాటం చేశారో.. అదే ఆధిపత్యం, అహంకారంతో పవన్ మాట్లాడుతున్నారన్నారు. "హైదరాబాద్ రావాలంటే పాస్‌పోర్ట్ తీసుకోవాలా" అని మాట్లాడుతున్న పవన్ ముందు తన ఆలోచనా ధోరణిని మార్చుకుంటే మంచిదన్నారు. తలుపులు వేసి తెలంగాణ బిల్లును ఆమోదించుకున్నారనడం ద్వారా పవన్ తెలంగాణపై తన అక్కసును వెళ్లగక్కారని మండిపడ్డారు. శాసనసభ సభ్యుడైన పవన్ కళ్యాణ్‌కు పార్లమెంటు గురించి ఐడియా లేదని.. పార్లమెంటులో ఏ బిల్లునైనా తలుపులు మూసే ఆమోదిస్తారని పేర్కొన్నారు. "తెలంగాణపై తనకు ప్రేమ ఉందంటున్న పవన్.. తెలంగాణకు మద్దతుగా ఎన్నడైనా మాట్లాడాడా? తెలంగాణ కోసం యువత చనిపోతుంటే ఎప్పుడైనా సంఘీభావం తెలిపాడా? 'చనిపోవద్దు.. ధైర్యంగా పోరాడి తెలంగాణ తెచ్చుకోండ'ని చెప్పాడా? పైగా తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినలేదన్నాడు. తెలంగాణ ఏర్పాటును అవమానించిన పవన్ కల్యాణ్.. తెలంగాణ గురించి మాట్లాడితే ఎలా?" అంటూ నిలదీశారు. పవన్ కళ్యాణ్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అని, తన దగ్గర డబ్బులుంటే తానూ ఆయనతో ఒక క్యారెక్టర్ చేయిస్తానని ఎద్దేవా చేశారు. ఆయన తెలంగాణకు రాకపోకలు సాగిస్తే తమకు ఎలాంటి అభ్యంతరమూ లేదని, కానీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కెలికి మరీ నవ నిర్మాణ సభ పెడతానంటే ఎవరూ చూస్తూ ఊరుకోరన్నారు. ఆంధ్రా ప్రాంత ప్రజలకు తాము ఎన్నడూ వ్యతిరేకం కాదని, వారికి స్వాగతం పలుకుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వస్తే తెలంగాణ గెస్ట్‌గా ప్రోటోకాల్ ఇచ్చామని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలోనూ ఆంధ్రా ప్రజలను తాము ఏమీ అనలేదని, కానీ ఏదో అన్నట్లు పవన్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. సినీ ఆర్టిస్టుగా పవన్ కళ్యాణ్ ఎక్కడ తిరిగినా తమకు అభ్యంతరం లేదని, ఆర్టిస్టులను తాము గౌరవిస్తామని స్పష్టం చేశారు. పేమెంట్ తీసుకుని రాజకీయాలు మాట్లాడితే.. తెలంగాణ వారిని వేర్పాటువాదులతో పోలిస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. ఇక.. గ్లామర్ కాపాడుకోవడం కోసమే పవన్ హైదరాబాద్‌లో ఉంటున్నారని, నల్లగా అయిపోతాననే భయంతోనే విజయవాడ వెళ్లట్లేదని అనిరుధ్ రెడ్డి ఎద్దేవా చేశారు. సినిమాలు, రాజకీయాల్లోనూ ప్యాకేజీ ఎక్కువ ఇచ్చిన వారికే పవన్ మద్దతు ఇస్తారన్నారు. జగన్ ఎక్కువ ప్యాకేజీ ఇస్తే ఆయనకే మద్దతు ఇస్తారన్నారు.

## రేపే కేరళకు నైరుతి

**న్యూఢిల్లీ, జూన్ 2:** నైరుతి రుతుపవనాలు గురువారం కేరళలోకి ప్రవేశించనున్నాయి. అదే రోజు తమిళనాడు, లక్షద్వీపలో పలు ప్రాంతాలు, అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో మరికొన్ని ప్రాంతాలకూ విస్తరించనున్నాయి. ఈమేరకు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) మంగళవారం ప్రకటించింది. కేరళ, లక్షద్వీపలలో గడిచిన రెండు, మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటం, కేరళకు ఆనుకుని అరేబియా సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఆవరించడంతో రుతుపవనాల రాకకు అనుకూలంగా ఉందని తెలిపింది. వచ్చే ఏడు రోజుల్లో కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, 7 నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశముందని హెచ్చరించింది. అలాగే, వచ్చే వారం దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. వాయవ్య, మధ్య, తూర్పు, దక్షిణ భారతంలోని అనేక ప్రాంతాల్లో వచ్చే వారం మోస్తరు నుంచి తీవ్రంగా పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించింది. సాధారణంగా జూన్ ఒకటో తేదీ నాటికి కేరళలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. అయితే ఈ ఏడాది మే 26 నాటికి రుతుపవనాలు కేరళను తాకుతాయని ఐఎండీ తొలుత ప్రకటించింది. ఆ తర్వాత దానిని సవరించి.. మే 28వ తేదీ నుంచి జూన్ మూడో తేదీ మధ్య రుతుపవనాలు రావడానికి అనుకూలమైన వాతావరణం ఉందని తెలిపింది. దానికంటే కూడా ఒకరోజు ఆలస్యంగా రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించనున్నట్లు తాజాగా వెల్లడించింది. ఇటు బుధ, గురువారాల్లో తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో

(మొదటి పేజీ తరువాయి)



ఏర్పా టును ప్రోత్సహిస్తున్నామని, అదనంగా ఉత్పత్తి అయ్యే కరెంటును గ్రిడ్‌కు అందించి రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా చేస్తున్నామని చెప్పారు. రైతుభరోసా, రైతుబీమా, రుణమాఫీ పథకాలకు రెండున్నరేళ్లలో రూ.1,56,496 కోట్లు, ధాన్యం కొనుగోళ్లకు రూ.82,840 కో ట్లు ఖర్చు చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ధాన్యం, మొక్కజొన్న, జొన్న తదితర పంటల కొనుగోళ్లలో దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణతో పోటీపడే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ నీటిగోస తీరలేదని, పదేళ్ల గత పాలనలో పరిస్థితులు మారలేదని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాలు తేల్చి అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేస్తామని సీఎం చెప్పారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణంపోస్తామని, తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మిస్తామన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించే పనులు మొదలుపెడతామని ప్రకటించారు.

### ఆర్థికశక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు

ప్రజాపాలనలో మహిళా సంఘాలు ఆర్థిక శక్తికేంద్రాలుగా, ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్షేత్రాలుగా తయారయ్యాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, సౌర విద్యుత్ ప్లాంట్లు, పెట్రోలు బంకులతోపాటు వెయ్యి ఆర్టీసీ బ స్సులకు ఓనర్లుగా మారారని, సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోడౌన్లు, రైస్‌మిల్లుల ఏర్పాటుకు మహిళలు సిద్ధమయ్యారని గుర్తు చేశారు. మరోవైపు, నిరుద్యోగులకు సీఎం శుభవార్త చెప్పారు. టీజీపీఎస్సీ ద్వారా ఇంజనీరింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, అటవీశాఖ, విద్యాశాఖల్లో ఖాళీ ల భర్తీకి ఈ నెలలో నోటిఫికేషన్ ఇస్తామని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రస్తావిస్తూ.. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో 1,190 మంది విద్యార్థులు కోర్సు పూర్తిచేశారని, వీరిలో 838 మంది మైక్రోసాఫ్ట్, ఫ్లిప్‌కార్ట్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏఐజీ-అపోలో హాస్పిటల్స్‌లో ఉద్యోగాలు పొందినట్లు సీఎం గుర్తు చేశారు. ఈ ఏడాది అన్ని ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు అల్పాహారం పథకాన్ని అమలుచేస్తామని తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

13 నెలల్లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిందని, ఈ ఏడాది సెప్టెంబరు 17వ తేదీ నాటికి మరో 2 లక్షల ఇళ్లను పూర్తిచేస్తామని సీఎం ప్రకటించారు. ఈ ఏడాది క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. 15.12 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, 19.44 లక్షల మంది కొత్త సభ్యులను చేర్చి... మొత్తంగా 3.38 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. వృద్ధుల సామాజిక భద్రతకు భరోసా, గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం కొత్త చట్టాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 73 రకాల ఉపాధి రంగాల కార్మికులకు కనీస వేతనాలు నోటిఫై చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయటానికి కమిటీ వేశామన్నారు. కులగణనను, 59 షెడ్యూల్డు కులాల గ్రూపుల విభజనను విజయవంతంగా పూర్తిచేసి, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని ఆమోదించినట్లు తెలిపారు. ఉద్యోగులకు ప్రత్యేక బీమాను తీసుకొచ్చామని, నగదు రహిత ఆరోగ్య పథకాన్ని త్వరలో అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్ హెల్త్ సిటీ, సనత్‌నగర్, అల్వాల్, ఎల్‌బీ నగర్‌లో టిమ్స్ హాస్పిటళ్లు, నిమ్స్ విస్తరణ, ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవన నిర్మాణం, 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### ముందే ముగిసిన సీఎం ప్రసంగం

సీఎం రేవంత్‌రెడ్డి పరేడ్ మైదానానికి ఉదయం 8.30 గంటలకు చేరుకొని జాతీయ జెండా ఆవిష్కరణ తర్వాత 9 గంటలకు ప్రసంగం ప్రారంభించారు. అరగంటపాటు మాట్లాడిన తర్వాత.. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రసంగాన్ని ముగిస్తున్నానని, పిల్లలు, పెద్దలు ఎవరూ ఇబ్బందులు పడకూడదని ప్రసంగ పాఠం మొత్తం చదవటంలేదని ప్రకటించారు. వేడుకల్లో పోలీసులు, కమెండోల పరేడ్‌లు, కళాకారుల ప్రదర్శనలు ప్రజలను అలరించాయి. పరేడ్ మైదానానికి వెళ్లే ముందు గన్‌పార్కులోని అమరవీరుల స్తూపానికి సీఎం రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

### తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

రాష్ట్రంలో మాదక ద్రవ్యాలకు కళ్లెం వేశామని, షీ-టీమ్స్, టీ-సేఫ్ సర్వీస్ ద్వారా మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని, మేడారం, యాదగిరిగుట్ట, వేములవాడ, బాసర, కాళేశ్వరం ఆలయాల అభివృద్ధి పనులు శీఘ్రగతిన జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను రూ.వేయి కోట్లతో ఘనంగా నిర్వహిస్తామని, టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహిస్తున్నామని, లైఫ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు, రోడ్డు ట్యాక్స్‌లో మినహాయింపులు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. కబ్జాల్లో ఉన్న చెరువులు, కుంటలకు విముక్తి కలిగించామని, రూ.60 వేల కోట్ల విలువైన 1,045 ఎకరాల విస్తీర్ణాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలును ప్రాజెక్టును ఎల్అండ్‌టీ నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా మూసీ తీరంలో మసీదు, చర్చి, గురుద్వారా నిర్మిస్తామని వెల్లడించారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఏర్పాటుచేస్తున్నామని, శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేయటం ద్వారా రీజినల్ కనెక్టివిటీ బలోపేతం అవుతుందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందని, వరంగల్‌లో 950 ఎకరాల స్థలాన్ని ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, 2030 నాటికి రాష్ట్రాన్ని టాప్ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలబెట్టాలనేది లక్ష్యమని, దీనిద్వారా రాబోయే రోజుల్లో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

### అమరుల ఆకాంక్షలకు అనుగుణంగానే కాంగ్రెస్ పాలన: రాహుల్

అమరుల ఆకాంక్షలకు అనుగుణంగానే తెలంగాణ పాలన సాగుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటాలను, అమరుల త్యాగాలను ఆయన మంగళవారం 'ఎక్స్' వేదికగా స్మరించుకున్నారు. "తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ అనేది లక్షలాది మంది ప్రజల పోరాటం, త్యాగాల ఫలితం. తమ కలల తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన ప్రతి ఒక్కరినీ ఈరోజు మనం స్మరించుకుందాం. సామాజిక న్యాయం, సమానత్వంతో, ప్రతి తెలంగాణ పౌరుడు ఆత్మగౌరవంతో తలెత్తుకుని ముందుకు సాగేలా, అమరుల వారసత్వా న్ని నిలబెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోంది" అని రాహుల్ పేర్కొన్నారు.

# తెలంగాణలో పోటీ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదం కంటే ప్రమాదకరమని అభివర్ణించారు. వేర్పాటు వాదం మంచిది కాదని.. ఇది భారత దేశమా.. లేక పాలస్తీనా.. పాకిస్థానా అని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్‌ను తెలంగాణలో అడుగు పెట్టనివ్వబోమని చేసే బెదిరింపులకు జనసేన భయపడదన్నారు. 'తెలంగాణ ఏమన్నా మీ అయ్య జాగీరా!?' అని ప్రశ్నించారు. తెలంగాణ కూడా దేశంలో అంతర్భాగమేనని అన్నారు. ఇవాళ ఎవరో వచ్చి బెదిరించే పరిస్థితి రాకూడదని, దశాబ్దానికి పైగా భరించామని, ఇక సహించేది లేదని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆయన మాట్లాడారు. "అన్ని రాష్ట్రాల్లో వేర్పాటు వాదంతో ఇలాగే మాట్లాడితే.. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లేందుకు పాస్‌పోర్టు తీసుకుని పోవాలా!? ఇలాంటి వాతావరణం దేశ సమగ్రతను దెబ్బతీస్తుంది. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మంచిది కాదు. మేమూ పన్నులు కడుతున్నాం. ప్రాంతీయత పేరుతో జాతీయ వాదాన్ని బలహీనపరిస్తే.. జనసేన కొట్లాడుతుంది. తమిళనాడులో హిందీ గో బ్యాక్, తెలంగాణలో మార్వాడీ గోబ్యాక్ అనే నినాదాలు దేశాన్ని విచ్ఛిన్నం చేస్తాయి. ఇలాంటి సంస్కృతిపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ తెలంగాణ నడిబొడ్డునే పుట్టిందన్నారు. జనసేనకు తెలంగాణ మీద ప్రేమ ఇవాళ తెచ్చుకున్నది కాదని.. 2007, 2008 నుంచే ఉందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఆలోచన రాకముందే.. తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు, పోరాట స్ఫూర్తికి ఉత్తేజితమై.. సినిమాల్లోనూ ముందు కు తీసుకెళ్లానని చెప్పారు. "ఇవాళ నన్ను విమర్శించే గొంతులు.. 2007లో ఎక్కడికి పోయాయి!? తెలంగాణ బాగుండాలని కోరుకునే వ్యక్తినే తప్ప.. అధికార వ్యామోహం లేదు. మాకు ఆంధ్రాలోనే దిక్కు లేదు. నేనేమన్నా తెలంగాణలో సీఎం అవుతానా!? పదవుల కోసమే అయితే 2008లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం వచ్చినా తీసుకోలేదు. ప్రజా సమస్యల మీద ఆదిలాబాద్ మారుమూల ప్రాంతాలతోపాటు నక్సల్స్ ప్రభావిత జిల్లాల్లోనూ పర్యటించాను. ఇవాళ పదవుల్లో ఉన్నవారు ఎవరూ ఆ ప్రాంతాల్లో తిరగలేదు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు అందకపోతే బోర్లు వేసి దాహం తీర్చాం" అని చెప్పారు. ఇవాళ చాలామంది బెదిరిస్తున్నారని, ఎవరో బెదిరిస్తే.. జన సేన భయపడదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ కంటే ఏపీలోనే తనకు ఎక్కువ బెదిరింపులు ఉన్నాయన్నారు. ఇవాళ తనను బెదిరించే వాళ్లకు తన ఇంటి చిరునామా చెప్పేందుకే ఇంటి వద్ద విలేకరుల సమావేశం పెట్టానన్నారు. తొలిసారి తనపై తెలంగాణలోనే పోలీసు కేసు నమోదైందని, తాటాకు చప్పుళ్లకు జనసేన భయపడదని స్పష్టం చేశారు. బాంచెన్ కాల్మొక్తా అనే స్వభావం తనకు లేదని, ఉంటే పార్టీ పెట్టేవాడిని కాదన్నారు. మాట్లాడకుండా వదిలేస్తే.. ఇళ్లలోకి దూరి ప్రైవేటు ఆస్తుల జోలికి వస్తారనే మాట్లాడాల్సి వచ్చిందన్నారు. "జర్నలిస్టులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్ అధికారులు అన్ని మతాలు, ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పని చేస్తున్నారు. ఇలాంటి విద్వేష పూరి త వాతావరణం ఉంటే ఏపీ, తెలంగాణలో అఖిల భారత సర్వీసు అధికారులు పని చేయగలరా!? కేసీఆర్ తన పార్టీని ఏపీలో పెడితే స్వాగతించాం. బీఆర్ఎస్ ఆఫీసు గుంటూరులో పెట్టుకున్నారు. జనసేన నుంచి వెళ్లిన నాయకుడిని అధ్యక్షుడిని చేశారు. బీఆర్ఎస్ అధినేత మహారాష్ట్ర, పంజాబ్‌లో పర్యటించవచ్చు. పవన్ కల్యాణ్ మాత్రం తెలంగాణలో పర్యటించకూడదా!? జనసేనను తెలంగాణలో అడుగుపెట్టవద్దంటే ఎలా!?" అని నిలదీశారు. తెలంగాణలో ఆంధ్రావారికి ఏం పని అని ప్రశ్నించే వారికి.. ఆంధ్రాలో తెలంగాణ కాంట్రాక్టర్లు, తెలంగాణలో ఆంధ్రా కాంట్రాక్టర్లు చేస్తు న్న వ్యవహారాలు కనిపించడం లేదా!? అని నిలదీశారు. వ్యాపారాలు, పాలకుల అధికారాలు బాగానే ఉన్నాయని, ఏదన్నా మాట్లాడితే తనలాంటి వారినే లక్ష్యం చేసుకుంటారని తప్పుబట్టారు. మాట్లాడితే.. ఆంధ్రా, ఆంధ్రా అంటున్నారని, తెలంగాణ ప్రజలకు, నాయకులకు ఆంధ్రా ప్రజల మీద ఎలాంటి ద్వేషం లేకపోయినా.. కొంతమంది కొన్ని పార్టీల ముసుగులో, సామాజిక మాధ్యమాల వెనుక, పార్టీల జెండాల వెను క ఉండి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఆంధ్రా నేతలను తెలంగాణ నాయకులు ఎన్నోసార్లు.. 'నా కొడకల్లారా..' అని తిట్టారని.. అక్కడి అన్ని వర్గాల ప్రజలను తిట్టినట్లే కదా అని అన్నారు.

### రేవంత్ అంటే గౌరవం.. కానీ..

రేవంత్ రెడ్డి అంటే తనకు గౌరవమని, కానీ, తాను చెరువును కబ్జా చేసినట్లు ప్రభుత్వం నిర్ధారిస్తే.. ఆ భూమిని ప్రభుత్వానికే రాసిస్తానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2000 మందితో తాను సభ పెట్టుకుంటే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతాయని చెప్పడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో అందరూ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే రాజకీయ పార్టీలు మనుగడ సాగిస్తాయా!? అని ప్రశ్నించారు. తెలుగు ప్రజల ఐక్యతకు బూర్గుల రామకృష్ణారావు చిహ్నమని, తెలంగాణ, ఏపీని కలిపే హైవేకి ఆయన పేరు పెట్టాలని ప్రతిపాదించారు. "తెలంగాణను వ్యతిరేకించిన వారు ఇవాళ పదవుల్లో ఉన్నారు. పవన్ కల్యాణ్ తెలంగాణకు ఎలా వస్తారో చూస్తామని ఇవాళ మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు.. వైఎస్ తెలంగాణను వ్యతిరే కించిన రోజు ఆయన పక్కనే ఉన్నారు. ఆరోజు వారి నోరు ఎందుకు లేవలేదు!? అప్పట్లో కాంగ్రెస్ నాయకులను ఓయూ విద్యార్థులు, బస్తీ ప్రజలే తన్ని తరిమేశారు. తనపై దాడికి వస్తామంటే.. ఇంటి ముందే కుర్చీ వేసుకుని కూర్చున్నా" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు ఏమనుకుంటున్నారో అర్థం కాదని, రాహుల్, ప్రియాంకా గాంధీ కేరళ, వయనాడ్‌లో పోటీ చేయవ చ్చని, ఇందిరా గాంధీ మెదక్ నుంచి పోటీ చేయవచ్చని, తన విషయంలో ఇక్కడ కాంగ్రెస్ నాయకులు ఎందుకు అభ్యంతరం తెలుపుతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

## తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

(మొదటి పేజీ తరువాయి)

రహదారులు, రైల్వేలైన్లు ఏర్పాటు చేస్తున్నాం. వికసిత భారత్ కావాలంటే వికసిత తెలంగాణ కావాలి. ఒక అవినీతి పరుడు చేతుల్లోంచి మరో అవినీతి పరుడి చేతుల్లోకి వెళ్ళింది. తెలంగాణ కలలును సాకారం చేస్తాం' అని నితిన్ నబీన్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలానే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, టీజీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ, అభివృద్ధి పథంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చిన్న రాష్ట్రాల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు ఏర్పాటు చేశాం. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చాం. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తున్నా. అమరవీరుల కలలు కన్న రీతిలో ఇంకా రాష్ట్రం వెనుకబడి ఉంది. చిన్నమ్మ సుష్మా స్వరాజ్ తెలంగాణ ఏర్పాటుకు కృషి చేశారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారు అధికారంలో ఉన్నారు. రాష్ట్రా అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్ ఏర్పాటు సమయంలో జార్ఖండ్ ఏర్పాటు కానివ్వం అన్నవారే ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నారు.

## పాలమూరు ప్రాజెక్టులకు రూ.47,130 కోట్లు అవసరం!

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 2:** నిధుల లేమి కారణంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని 12.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు, 1,226 గ్రామాలకు తాగు నీరు లక్ష్యంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పనులకు కావాల్సింది కొండంత అయితే బడ్జెట్‌లో గోరంత కేటాయింపులే జరుగుతున్నాయి. తాజా బడ్జెట్‌లోనూ కేవలం రూ.1,800 కోట్లే దక్కాయి. పాలమూరు-రంగారెడ్డితో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, రాజీవ్ బీమా, తుమ్మిళ్ల, గట్టు, కొడంగల్ ఎత్తిపోతల పథకాలకు కలిపి సుమారు రూ.47,130 కోట్లు అవసరం కానున్నాయి. ఇందులో అత్యధికంగా పాలమూరు-రంగారెడ్డికే రూ.40,600 కోట్లు అవసరమని అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఇందులో ఫేజ్-1 పనులకే రూ.19,385 కోట్లు కావాలని పేర్కొన్నారు. ఆ ప్రాజెక్టు తర్వాత అత్యధికంగా రూ.4,175 కోట్లు మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అవసరం కానున్నాయి. ఇవికాకుండా మిగిలిన ప్రాజెక్టులకు రూ.1,815.83 కోట్లు ఖర్చు చేస్తే 2.46 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. మొత్తం పాలమూరు ప్రాజెక్టులన్నీ ఈ టర్మ్‌లోనే పూర్తి చేస్తామని అటు సీఎం, ఇటు నీటిపారుదలశాఖ మంత్రి చెబుతుండగా సాగునీటి అనుమతులు లేని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల సమీకరణ ఎలా చేస్తారనేది తెలియడం లేదు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి రెండున్నరేళ్లు అవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈనెల 4, 5వ తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల సందర్శన ప్రాధాన్యతను సంతరించుకుంది.

### సీఎం పర్యటన మైలురాయి కానుంది: ఉత్తమ్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన నేపథ్యంలో మంగవారం జలసౌధలో అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. దీనికి మంత్రి జూపల్లి కృష్ణారావు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హాజరయ్యారు. సీఎం పర్యటన ప్రాజెక్టుల నిర్మాణంలో ఒక మైలురాయిగా నిలువనుందని ఉత్తమ్ చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్ జాబితాలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయడానికి నిధులు విడుదల చేసి, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేస్తారన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో పాటు రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలో కరువు పీడిత ప్రాంతాలకు సాగు నీటితో పాటు తాగునీటిని అందిస్తామని వెల్లడించారు. ప్రాజెక్టుల పూర్తితో జిల్లాల స్వరూపమే మారనుందన్నారు. ఈ పర్యటనలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులూ పాల్గొంటారని తెలిపారు. సీఎం సమీక్ష సందర్భంగా అధికారులు సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, రాజీవ్ బీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు ఇవ్వాలన్నారు. ఈనెల 4న సాయంత్రం సోమశిలలో ప్రజెంటేషన్ సెషన్ ఉంటుందన్నారు. సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉంటే.. అప్పటికప్పుడే సీఎం కూడా పనుల పూర్తికి అవసరమైన చర్యలు తీసుకునే అవకాశముంటుందని చెప్పారు.

## 290 ఉద్యోగాలకు నోటిఫికేషన్

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 2:** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) 290 ఉద్యోగాలకు సంబంధించి మూడు నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఇందులో రోడ్లు, భవనాల శాఖలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ సివిల్ ఇంజినీర్ (ఏఈఈ) ఉద్యోగాలు ఉండగా, 49 ఏఈఈ ఎలక్ట్రికల్ ఉద్యోగాలు ఉన్నాయి. అలాగే, కాలుష్య నియంత్రణ మండలిలో 19 ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. 18 నుంచి 44 ఏళ్లలోపు వారిని అర్హులుగా నిర్ణయించారు. పరీక్షలన్నీ ఓఎంఆర్ (ఆఫ్‌లైన్) విధానం లేదా సిబిటి (ఆన్‌లైన్) పద్ధతిలో నిర్వహిస్తామని, దీనిపై త్వరలో స్పష్టత ఇస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి హరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6 నుంచి జూలై 13 వరకు ఏఈఈ సివిల్ ఉద్యోగాలకు, ఈనెల 10 నుంచి జూలై 17 వరకు ఏఈఈ ఎలక్ట్రికల్ ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ నెల 8 నుంచి జూలై 15 వరకు కాలుష్య నియంత్రణ మండలి పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తామని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. క్రైస్తవ మతంలోకి మారినవారిని ఎస్సీ, ఎస్టీలుగా పరిగణించబోమని కమిషన్ స్పష్టత ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ విభాగంలో దరఖాస్తు చేసేవారు సమర్పించాల్సిన ధ్రువపత్రాలను నోటిఫికేషన్లో పేర్కొంది.

సంపుటి: 2 సంచిక: 14 వార్త వేదిక సూర్య
హైదరాబాద్
బుధవారం, జూన్ 03, 2026

# అమరవీరులకు ఘన నివాళులు



## బౌద్ధనగర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, జూన్ 02(వార్త వేదిక సూర్య)

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వారసిగూడ చౌరస్తా లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ..ఆత్మ గౌరవ ఉద్యమమే ఊపిరిగా..అరవై ఏళ్ల కల సాకారం కావడంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ..ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల స్ఫూర్తితో సాధించుకున్న స్వరాష్ట్రంలో ఆర్థిక సమానత్వం, స్వావలంబన దిశగా సాగిపోదాం..బంగారు తెలంగాణ దిశగా పయనిద్దామని ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, సాయియాదవ్, పాక సాయి, జల సాయి, బాబా, రామచందర్, బ్రహ్మచారి, సచిన్, బక్వార్, జగన్, జానకిరామ్, రాము, లత, సుజాత, రేణుక, మంజుల, గీతా, మానస, సుమలత, సులోచన, సుమతి, జయ, భూలక్ష్మి తదితరులున్నారు

## ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, జూన్ 02(వార్త వేదిక సూర్య)



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాలలో స్థానిక హెడ్ మాస్టర్ బి.కల్పన ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్జిటి సయ్యద్ రూహి మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల స్ఫూర్తితో సాధించుకున్న స్వరాష్ట్రంలో ఆర్థిక సమానత్వం, స్వావలంబన దిశగా సాగిపోదాం బంగారు తెలంగాణ దిశగా పయనిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్జీటి టి.వర్షా తదితరులున్నారు

## జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ జోనల్ కార్యాల యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం జోనల్ అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ సాధన కోసం బీసీవై పార్టీ పోరాటం కొనసాగుతుంది : డా. చిలకల శ్రీనివాస్ యాదవ్

చౌటుప్పల్ జూన్ 2 వార్తా వేదిక సూర్య



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు బీసీవై పార్టీ ౹ాజ సభ్యులు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమం అనేది కేవలం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం మాత్రమే కాదని, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జరిగిన మహోన్నత ఉద్యమమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన "నిధులు -- నీళ్లు -- నియామకాలు" అనే ప్రధాన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారని అన్నారు. ఉద్యోగ నియామకాల విషయంలో ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేకపోయిందని పేర్కొన్నారు.

తెలంగాణ సాధనలో అత్యంత కీలక పాత్ర పోషించిన విద్యార్థులు, యువత మరియు ఉద్యమకారుల ఆశయాలు నేటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి సమస్యలు, రైతుల ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రజలకు చూపించిన అభివృద్ధి చిత్రానికి, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు.

పేదలు, బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతుల ప్రజలు నేటికీ అనేక సమస్యలతో సతమతమవుతున్నారని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రభుత్వాలు సంక్షేమం పేరుతో అనేక పథకాలను ప్రకటిస్తున్నప్పటికీ అవి నిజమైన అర్హులకు పూర్తిస్థాయిలో చేరడం లేదని విమర్శించారు. పేద ప్రజలను పన్నులు, సెస్‌లు మరియు వివిధ రకాల ఆర్థిక భారాల రూపంలో దోచుకోవడం తప్ప, వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడం లేదన్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో కలలు కన్న "సామాజిక తెలంగాణ" ఇంకా సాకారం కాలేదన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు మరియు ఇతర బలహీన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారంలో భాగస్వామ్యం లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

బీసీవై పార్టీ ఏర్పాటుకు ప్రధాన కారణం బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అధికారం మరియు సముచిత గుర్తింపు కల్పించడమేనని తెలిపారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మరియు ప్రజల హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని వెల్లడించారు.

తెలంగాణ అమరవీరులు ప్రాణత్యాగం చేసింది కొద్దిమంది పాలక వర్గాల అభివృద్ధి కోసం కాదని, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన న్యాయం జరగాలనే లక్ష్యంతోనని గుర్తు చేశారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర పాలన కొనసాగినప్పుడే వారి త్యాగాలకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, సామాజిక తెలంగాణ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.

## హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ 12వ వార్షికోత్సవాన్ని జూన్ 2, 2026న ఘనంగా నిర్వహించారు. అమీర్‌పేట్‌లోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో గల హెచ్ఎండీఏ ప్రధాన కార్యాలయంలో ఈ వేడుకలు నిర్వహించారు.

హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆదేశాల మేరకు.. హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (జనరల్) మరియు కార్యదర్శి (ఎఫ్ఏసీ) శ్రీవత్స కోట, ఐఏఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఆయన ఘన నివాళులర్పించారు. అనంతరం శ్రీవత్స కోట మాట్లాడుతూ.. రాష్ట్ర నిరంతర అభివృద్ధి, భావితరాల సంక్షేమం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణ లక్ష్యాలు, ఆకాంక్షలను సాకారం చేయడంలో హెచ్ఎండీఏ ఉద్యోగులందరూ అంకితభావంతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్లు ఆర్. ఉపేందర్ రెడ్డి (ఐఏఎస్), టి. వెంకన్నలతో పాటు చీఫ్ ఇంజనీర్ శ్రీ బి. రవీందర్, హెచ్‌జీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సి హెచ్. పరమ్ జ్యోతి, ప్లానింగ్ డైరెక్టర్లు కె. విద్యాధర్, కె. యశ్వంత్ రావు, కె. వికాస్ మరియు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు

రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం ఉదయం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్కొండ–గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వైస్ శ్రీధర్ హాజరై తెలంగాణ ఉద్యమ అమరవీరులను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పున్నమోని మల్లేష్ యాదవ్, ఎస్ఐఆర్ జోనల్ ఇన్‌చార్జి సోల్కర్ రెడ్డి, డాక్టర్ వి. శ్రీరాములు, కోరని క్రాంతి, బండారు బాలకృష్ణ, హరికృష్ణ, పి. రవీందర్, గుడిసె యాదయ్య, ఈ. వేణుగోపాల్, సరితా రెడ్డి, పద్మావతి, కవిత, జంగయ్య, శశిధర్, పెంటయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాలు నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా పుస్తకాలు నర్సింగరావు, కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది అమరవీరుల త్యాగాలు, ప్రజల దీర్ఘకాల పోరాటాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగి, పేదలు, రైతులు, కార్మికులు, యువత, విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం పనిచేయాలని కోరారు. రాష్ట్రంలోని సహజ వనరులను ప్రజల సంక్షేమం కోసం వినియోగించడంతో పాటు ఉపాధి అవకాశాల పెంపు, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి సాధనకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయానంద్ గౌడ్, సీపీఐ మండల కార్యాలయ కార్యదర్శి జీ. సత్యం, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలు మునీశ్వరి, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. సలీం, సయ్యద్ ఖాజా, సీపీఐ శాఖ కార్యదర్శులు సీహెచ్. నర్సిరెడ్డి, జె. సదానంద్ గౌడ్, పాండు, సాబీర్, వాణి, హుస్సేన్ భాయ్, అలీ భాయ్, సుశీల, నాగార్జున చారి, శ్రీను, రవి, ప్రభాకర్, నాగరాజు, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సత్కారం పొందిన ప్రధానోపాధ్యాయుడు నిరంజన్‌కు ఘన సన్మానం

- మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి అభినందనలు

రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన విద్యావేత్తలను సత్కరించింది. ఈ సందర్భంగా పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మణికొండలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న వి. నిరంజన్ రాష్ట్ర ప్రభుత్వ సత్కారాన్ని అందుకున్నారు. ఆయనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన నిరంజన్‌ను మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో నేడు మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణ రెడ్డి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, నిరంజన్ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తూ, క్రమశిక్షణతో పాటు విలువల ఆధారిత విద్యను అందిస్తున్నారని కొనియాడారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు, మణికొండకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ్ నాయక్, నాయకులు బషీర్, శ్రవణ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొని నిరంజన్‌ను అభినందించారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి




రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదర్‌గూడ చౌరస్తాలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు కలిసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొలన్ సుభాష్ రెడ్డి, మొంద్ర కొమురయ్య, కొంగళ్ళ బుచ్చయ్య, సోమారం రవీందర్, బర్ల మల్లారెడ్డి, సోమారం రాజ్‌కుమార్, కొండమీది హరినాథ్, కొలన్ సుధాకర్ రెడ్డి, రావుల జంగయ్య, బీట్కూరి హరినాథ్, సనివెల్లి జయానంద్ రెడ్డి, నల్లింగ్ రమేష్, చిట్టిగారి చిన్నా నరేందర్, ఎం. బాలసు బ్రమణ్యం, యు. శ్రీకాంత్, సాబాధ విజయ్ కుమార్, సులిగె వెంకటేష్, కాకులారం కృష్ణ, గౌరిగే రాజు, మ్యాడం రాము, ఆర్. సదానంద్, పొట్ట అనిల్, దాంచెట్టి రాజేష్, రవీందర్ గౌడ్, నల్లింగ్ అజయ్, రాజేష్ కుమార్, సురేష్ భాటి, గట్టగోని మధు, కన్నయ్య లాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని గ్రామ యువకులు పాల్గొన్నారు.

సంపుటి : 2 సంచిక: 14 వార్త వేదిక సూర్య
హైదరాబాద్
బుధవారం, జూన్ 03, 2026



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హసన్‌నగర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ క్యాంపు

రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :

హసన్‌నగర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జూన్ 2న తెలంగాణ ఫార్మేషన్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం టీబీ అవగాహన మరియు నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 155 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. మొత్తం 132 ఎక్స్‌రే పరీక్షలు, 22 మంది అనుమానితులకు టీబీ నిర్ధారణకు అవసరమైన పరీక్షలు నిర్వహించారు.

ప్రజల్లో క్షయవ్యాధిపై అవగాహన పెంపొందించడంతో పాటు ముందస్తు గుర్తింపు, చికిత్స లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాల్వియా, ఎస్‌టీఎల్‌ఎస్ రహీం, ఎస్‌టీఎస్ అర్చన, మధుబాబు, ఆశా వర్కర్లు శ్రీనివాస్ రెడ్డి, జయేందర్, మాధవి, జి.నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నారం గేటు ద్వారా స్థానికులకు రాకపోకల అనుమతి కల్పించాలని వినతి

రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్, ప్రేమావతి పేట్, శివరాంపల్లి, భవాని కాలనీ, కిస్మత్‌పూర్ తదితర బస్తీల ప్రజలకు నారం గేటు నుండి నేషనల్ హైవేకు వెళ్లేందుకు అనుమతి కల్పించాలని కోరుతూ బీజేపీ నాయకులు సోమవారం నారం డైరెక్టర్ మీనాక్షి సుందరం ని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఐడీ ప్రూఫ్ ఆధారంగా రాకపోకలకు అనుమతి కల్పించే అంశాన్ని పరిశీలించి సహకరిస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ--గోషామహల్ ప్రభారి వై. శ్రీధర్, జిల్లా బీజేపీ కార్యదర్శి పి. మల్లేష్ యాదవ్, జోనల్ ఇన్‌చార్జ్ సోల్కర్ రెడ్డి, పి. రాజశేఖర్ రెడ్డి, హరికృష్ణ, రవీందర్, జి. యాదయ్య, ఇ. వేణు గోపాల్, పెంటయ్య, కవిత, పద్మావతి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బంజారా ఆరాధ్య దైవం శ్రీ శ్రీ తుల్జా భవనీ ఆలయానిదర్శించుకున్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ జూన్ 2 (వార్తవేదిక సూర్య ):-



మంగళవారం రోజు డిండి మండల కేంద్రంలో కొలువైన శ్రీ శ్రీ తుల్జా భవానీ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ "రైజింగ్ తెలంగాణ" లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్, సామా ఇంద్రపాల్ రెడ్డి, సరికొండ వెంకటేష్, కోరని బాలరాజు, పలుకుచెరువు మహేష్, రగడపల్లి శ్రవణ్, అనుముల జాన్ పాల్, నయీం భాయ్, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సోమ శ్రీనివాస్, జై ప్రకాష్, నరసింహ యాదవ్, సుధాకర్, రాజ్ కుమార్, గట్టయ్య, భాషా, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ఓం ప్రకాష్, కృష్ణ, కాశీయారి యాదగిరి, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, గోపి, ఎల్లప్ప, అనంతం గౌడ్, బాబురావు, మహేష్, రాము, యేసు శేఖర్, నాని, ఆంజనేయులు, జగదీష్, మల్లేష్ కుమార్, సాయి, మాలిక్, భరత్, ప్రశాంత్, రాజు, శ్రీశైలం, లావణ్య, సుగుణ, నీలం, రమాదేవి, పుష్పమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాధన నరేంద్ర మోదీతోనే సాధ్యం



## మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, జూన్ 02(వార్త వేదిక సూర్య)

తెలంగాణ కోసం అహర్నిశలు కష్టపడి తెలంగాణ ను సాధించిన ఘనత భారత ప్రధాన నరేంద్ర మోదీ కి దక్కుతుందని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని మోండా మార్కెట్, సజన్లాల్ స్ట్రీట్, శివాజీ నగర్, వైదిక సంఘం, రెజిమెంటల్ బజార్, మరియు అంబేద్కర్ నగర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ ఆత్మ గౌరవ ఉద్యమమే ఊపిరిగా అరవై ఏళ్ల కల సాకారం కావడంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ..ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల స్ఫూర్తితో సాధించుకున్న స్వరాష్ట్రంలో ఆర్థిక సమానత్వం, స్వావలంబన దిశగా సాగిపోదాం...బంగారు తెలంగాణ దిశగా పయనిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, మహిళ అధ్యక్షురాలు భాగ్య, కమిటీ చిన్న వీరయ్య, గణేష్, లడ్డు, సాయి, రఘు, రాహుల్, నాగేష్, ప్రశాంత్, గోవర్ధన్, చంద్రకళ, ప్రభ, సరిత, తదితరులున్నారు.

# తెలంగాణ హక్కుల పరిరక్షణకు పునరంకితం కావాలి: ఎస్. వెంకటేష్

రాజేంద్రనగర్, జూన్ 02 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటేదాన్ డివిజన్ పరిధిలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు మై ఫీల్ హోటల్ బొద్రాయి వద్ద జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, విద్యార్థులు మరియు యువత పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. 'నీళ్లు, నిధులు, నియామకాలు' నినాదంతో సాగిన ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమ రథసారథి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) నాయకత్వం, ఆమరణ నిరాహార దీక్ష, రాజకీయ వ్యూహాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని కొనియాడారు. అమరవీరుల ఆశయాల సాధనతో పాటు తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం కేసీఆర్ నాయకత్వంలో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్‌తో పాటు రమేష్ ముదిరాజ్, లక్ష్మిరాజ్, రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, మైసిరెడ్డి, నరేష్, చికెన్ రాజు, అప్కో రాజు, వెంకటరమణ, సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సలీమ్, బాల్‌రాజు, భాస్కర్, గోపాల్ నాయక్, ఆర్. కుమార్, గురుస్వామి, సరిత మహేష్, సుగుణ, పద్మ, రాజ్‌కుమార్, చిరంజీవి, ప్రవీణ్, అశోక్, రామస్వామి, అనిల్, రామకృష్ణ, సంతు, శివ, కృష్ణ ముదిరాజ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# వి రమణమ్మ పదవీ విరమణ



## కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ జూన్ 2 (వార్త వేదిక సూర్య):-

42 సంవత్సరాల పాటు విద్యారంగానికి విశిష్ట సేవలందించి, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన గౌరవనీయ ఉపాధ్యాయురాలు వి. రమణమ్మ పదవీ విరమణ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమ్మ ని ఘనంగా సన్మానించి, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆమె సేవలను కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా అంకితభావంతో విద్యాబోధన చేసి, సమాజానికి విలువైన పౌరులను అందించిన రమణమ్మ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, రమణమ్మ వంటి గురువులు సమాజానికి ఆదర్శప్రాయులని ఎమ్మెల్యే అన్నారు. ఆమె పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. గురువు చూపిన మార్గం జీవితాంతం వెలుగునిస్తుంది" 42 సంవత్సరాల సేవతో వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన వి. రమణమ్మ గారికి హృదయపూర్వక అభినందనలు



# కొండమల్లేపల్లి పిఎసిఎస్ కార్యాలయంలో జీనుగుల కొనుగోలు కేంద్రం ప్రారంభం





దేవరకొండ జూన్ 2 (వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి పిఎసిఎస్ కార్యాలయంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేసిన జీనుగుల కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి పిఎసిఎస్ ఛైర్మన్ డా. దుధిపాల వేణుధర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమన్ రెడ్డి పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ విష్ణుమూర్తి పిఎసిఎస్ డైరెక్టర్లు నేనావత్ శంకర్ నాయక్ గ్యార శ్రీను మారం అశోక్ నాయిని ప్రభాకర్ రెడ్డి , గుండబోయిన శ్రీనివాస్ యాదవ్ యాదగిరి రెడ్డి నర్సమ్మ-బుచ్చయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాలు నాయక్ , కోట్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు

సంపుటి : 2 సంచిక: 14 వార్త వేదిక సూర్య హైదరాబాద్ బుధవారం, జూన్ 03, 2026

# అక్రమ రిజిస్ట్రేషన్ల పై చర్య తీసుకోవాలి



**గట్టుప్పల.జూన్ 2.వార్త వేదిక సూర్య:**

గట్టుప్పల మండల కేంద్రం లో 158/6/1. 159/1 సర్వే నెంబర్ లో కలిగియున్న వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చకుండానే అక్రమంగా ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరుగుతున్నాయని మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆరోపించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామానికి ఆనుకుని ఇండ్ల మధ్య ఉన్న వ్యవసాయ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా ఒక గుంట రెండు గుంటల చొప్పున ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని అన్నారు. వ్యవసాయ భూమిని నివాస స్థలాలుగా మార్చాలంటే సంబంధిత శాఖల నుంచి భూ వినియోగ మార్పిడి (కన్వర్షన్) అనుమతులు తీసుకోవాల్సి ఉండగా, అలాంటి అనుమతులు లేకుండానే లేఅవుట్ ఏర్పాటు చేసి ఎటువంటి అనుమతులు లేకుండా హద్దు రాళ్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా చూపిస్తూ గుంటల లెక్కన భూమి అమ్మకాలు సాగిస్తున్నారని వెంకటేశం పేర్కొన్నారు. అంతేకాకుండా ఇప్పటికే కొన్ని ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు కూడా జరిగినట్లు ఆరోపించారు.వ్యవసాయ భూములను చట్టవిరుద్ధంగా ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్న వ్యక్తులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటికే జరిగిన రిజిస్ట్రేషన్లపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు

# అమరవీరులకు ఘన నివాళి..



**బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ జూన్ 2 (వార్త వేదిక సూర్య ):-**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు తదుపరి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ,నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు

# కేసీఆర్ ఉద్యమ నాయకత్వం, సబ్బండ వర్గాల పోరాటం కలిసి తెలంగాణ రాష్ట్రం పురుడు పోసుకున్నది

**-సాధించుకున్న రాష్ట్రాన్ని పదేళ్ల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్నాం. సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దేశానికే ఆదర్శంగా**

**-అమరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలి**

**-నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు సాకారమైన సుదినం జూన్ 2వ తేదీ**

**-60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఉద్యమ ఆశలు,అమరవీరుల ఆశయాలు నెరవేరిన రోజు నేడు**

**-దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన రోజు**

**-రాష్ట్ర సాధనలో అమరులైన వీరులకు సలాం**

**-తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలో జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ జూన్ 2 (వార్తా వేదిక సూర్య ):-**

సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు

అన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలో జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గారి ఉద్యమ నాయకత్వం, సబ్బండ వర్గాల పోరాటం కలిసి తెలంగాణ రాష్ట్రం పురుడు పోసుకున్నది అని ఆయన తెలిపారు.సాధించుకున్న రాష్ట్రాన్ని పదేళ్ల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్నాం. సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దేశానికే ఆదర్శంగా మారిందని ఆయన అన్నారు.అమరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలి ఆయన కోరారు.దేశందశాబ్దాల కాలపు కొట్లాటకు,నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు అని అన్నారు.శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించి, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు.సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా పాలన సాగించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు.అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు.ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలీ అని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు,మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, చందంపేట మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మాజీ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీల రవికుమార్, మాధవ రావు,కౌన్సిలర్లు పొట్ట మధు,పొట్ట మురళి, మాజీ వైస్ ఎంపీపీ అరెకంటి ముత్యాలమ్మ రాములు, కార్మిక విభాగం నాయకులు మహమ్మద్ జనీబాబ,మాకం చంద్రమౌళి,మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తోటకూరి పరమేష్,పులిజాల జానీ, గిరామోని శ్రీను, ఎస్.కె జమీర్ బాబా,రవీందర్ రావు,యాదగిరి రావు,వడత్య బాలు,మాడెం రాములు, వాజిద్ పాషా,గుండాల వెంకట్,నేనావత్ నాగార్జున, పగిడిమర్రి సతీష్,పగిడిమర్రి నాగరాజు, సూరి,సైదులు,సురేష్, వెంకట్,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి



**దేవరకొండ జూన్ 2 (వార్త వేదిక సూర్య):-**

మంగళవారం రోజున చందంపేట మండలంలోని పోలేపల్లి క్రాస్ రోడ్డు లోని చిత్రియాల సహకార సంఘం సొసైటీ అధికారులు మరియు సిబ్బంది నిర్వహించిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకుంటారు అని అన్నారు.. అదే విధంగా దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు అమరవీరుల త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ప్రత్యేకంగా అవతరించిందని తెలిపారు ఈ చారిత్రక దినం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు స్వయం పాలనకు ప్రతీక అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇప్ప తిరుపతి రెడ్డి, బందెల తిరుపతయ్య, వెంకులు, శ్రీను, రవి, మరియు తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ పార్టీ పీఏ పల్లి మండల నాయకులతో దేవరకొండలో తన నివాసంలో చర్చిస్తున్న రమేష్ నాయక్

**దేవరకొండ జూన్ 2 (వార్తా వేదిక సూర్య):-**

పి ఏ పల్లి మండలం లోని మల్లపురం, అజ్మాపురం,వద్దిపట్ల,పుట్టగండి, నక్కల్ పెంట తండలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులతో దేవరకొండలో తమ నివాసంలో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు అనంతరం పార్టీ భవిష్యత్ పలు విషయాలపై చర్చించారు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం శుభాకాంక్షలు

**- బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్**

**దేవరకొండ జూన్ 2 (వార్తా వేదిక సూర్య)):-**



డిండి మండలం కేంద్రంలో బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం బీ ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బీ ఆర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ జండా ఆవిష్కరీచారు అనంతరం కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ య స్ పార్టీ నాయకులుమాజీ జడ్పీటీసీ రాఘవ చారి, పున్నా లింగమయ్య, పీర్ మొహమ్మద్, డిండి మాజీ సర్పంచ్ బలుముల తిరుపతయ్య, పి ఏ సి యస్ డైరెక్టర్ రామలక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ విజయ్ , నోముల మహేశ్,జబ్బర్, జై, వెంకట్ రెడ్డి బలుమోరి లక్ష్మయ్య, సుంకరి చద్రాయ్య,వసీద్, వార్డు సభ్యులు భాష, గోనకోలు ముత్యాలు, సతీష్,అన్వర్, భాస్కర్, మైనద్దీన్, లక్ష్మయ్య, జన్గీర్, జానీ, ఉసేన్, సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు

## యువ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబరాలు

**కార్యక్రమంలో ప్రారంభించిన- బీ .ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్**

**దేవరకొండ జూన్ 2 ( వార్త వేదిక సూర్య ):-**






మంగళవారం రోజు కొండమల్లెపల్లి పట్టణ యువ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సంబరాలు కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమంనికి ప్రారంభించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం వారిని షీల్డ్ మరియు శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు పెద్దిశెట్టి సత్యనారయణ, జోహార్ నాయక్, నరేందర్, పాండు, గిరి , బీమా నాయక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 2 సంచిక: 14 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ బుధవారం, జూన్ 03, 2026

# రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

## ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం

సిద్దిపేట,జూన2(వార్తా వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవిస్తామని మాటిచ్చారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి మంత్రి వినిపించారు. అలాగే, హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి ఎగురవేశారు. హుస్నాబాద్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ నంబర్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటైందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తె తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని, కోట్లాదిమంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ, నేడు అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని ఉద్ఘాటించారు. తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వంలో మరింత సమానత్వంతో, మరింత ప్రగతితో ముందుకు తీసుకెళు న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# టోల్‌ఫ్రీ నంబర్లతోనూ యూరియా బుకింగ్!

## యాప్ వినియోగంలో రైతుల ఇబ్బందులు

హైదరాబాద్, జూన్ 2(వార్తా వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, రైతులకు సులభంగా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న మొబైల్ యాప్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన ప్రభుత్వం, కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించింది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తక్కువగా ఉన్న రైతులకు ఈ మార్పులు ఎంతో ఉపయోగపడనున్నాయి. యూరియా కోసం ముందస్తు బుకింగ్ తప్పనిసరి చేసిన తర్వాత రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకోవాల్సి వస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, యాప్ డౌన్‌లోడ్ చేయడం, రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం వంటి అంశాలు కష్టంగా మారాయి. సాంకేతిక సమస్యలు, ఇంటర్నెట్ లభ్యత లేకపోవడం వంటి కారణాలతో అనేక మంది రైతులు యూరియా బుకింగ్ చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.రైతుల సౌలభ్యం కోసం "యూరియా యాప్ టెలి సర్వీసెస" పేరిట రెండు టోల్‌ఫ్రీ నంబర్లను ఏర్పాటు చేయనున్నారు. యాప్‌లో బుకింగ్ చేసుకోలేని రైతులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి ఈ టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేసి యూరియా అవసరాన్ని నమోదు చేసుకోవచ్చు. రైతులు అందించిన వివరాలను అధికారులు నమోదు చేసి యాప్‌తో అనుసంధానం చేస్తారు. అనంతరం బుకింగ్ పూర్తైన సమాచారం రైతులకు తిరిగి ఫోన్ ద్వారా తెలియజేస్తారు. దీంతో యాప్ వినియోగం రాని రైతులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా బుక్ చేసుకునే అవకాశం పొందుతారు.టోల్‌ఫ్రీ సేవలతో పాటు మీసేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలు విస్తృతంగా ఉండటంతో రైతులు సులభంగా అక్కడికి వెళ్లి తమ అవసరాలను నమోదు చేసుకోవచ్చు. దీంతో డిజిటల్ పరిజ్ఞానం లేని రైతులు కూడా వ్యవస్థలో భాగస్వాములు కావడానికి అవకాశం లభిస్తుంది. రైతులకు అందుబాటులో ఉన్న సేవలను మరింత విస్తరించడం ద్వారా ఎరువుల పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటివరకు ఎరువుల నిల్వలు వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ ముందుగా డీలర్లకు సమాచారం అందించేది. అయితే కొందరు డీలర్లు ఈ సమాచారాన్ని తమకు సన్నిహితులైన వ్యక్తులకు ముందుగానే తెలియజేయడం వల్ల వారు ఇతర రైతుల కంటే ముందుగా బుకింగ్ చేసుకొని యూరియా పొందుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సాధారణ రైతులు నష్టపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి.ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇకపై ఎరువుల నిల్వల సమాచారం ముందుగా డీలర్లకు మాత్రమే ఇవ్వకుండా, యాప్ ద్వారా రైతులు, డీలర్లకు ఒకేసారి పంపించనుంది. దీంతో అందరికీ సమాన అవకాశాలు లభించడంతో పాటు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.యూరియా బుకింగ్ వ్యవస్థలో తీసుకొస్తున్న ఈ మార్పులు రైతులకు గణనీయమైన ఊరటనివ్వనున్నాయి. టోల్‌ఫ్రీ నంబర్లు, మీసేవ కేంద్రాల ద్వారా బుకింగ్ సౌకర్యం కల్పించడం వల్ల సాంకేతిక ఇబ్బందులు తగ్గనున్నాయి. అదే సమయంలో ఎరువుల నిల్వల సమాచారాన్ని అందరికీ ఒకేసారి పంపించడం ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది. రైతులకు సమాన అవకాశాలు కల్పిస్తూ, యూరియా పంపిణీని మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ చర్యలు దోహదపడనున్నాయి.

# అదుపుతప్పి బోల్తాపడ్డ కారు

## ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

నాగర్ కర్నూల్, జూన్ 2(వార్తా వేదిక సూర్య)


జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. వంగూరు గ్రామానికి చెందిన బాలు, ప్రవీణ్ మరో వ్యక్తి కారులో జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై వెళుతున్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గేటు సవిపంలో కారు ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో బాలు, ప్రవీణ్ ప్రాణాలు కోల్పోయారు.

మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వ్యక్తిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు బాలు, ప్రవీణ్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మాదిగల్లో అక్షరాస్యతను పెంచడం కోసం 40 డెస్ గో టు విలేజీ ప్రోగ్రాం

## ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకొని విద్యా ఉద్యోగాల్లో ముందుకు రావాలి

## జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవాన్ని మాదిగ జాతి పండుగగా జరుపుకోవాలి



దేవరకొండ జూన్ 2 (వార్తా వేదిక సూర్య):-

మాదిగ సామాజిక వర్గంలో డ్రాప్ అవుట్స్ ని తగ్గించి , విద్యా అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా మార్గనిర్దేశం చేసి అక్షరాస్యతను పెంపొందించడం కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మే 25 నుండి జులై 5 వరకు 40 రోజుల పాటు గో టు విలేజ్ ప్రోగ్రాం చేపట్టినట్లు ఎం ఆర్ పి ఎస్ దేవరకొండ నియోజకవర్గంఇన్చార్జిలు బొజ్జ చిన్న మాదిగ మారుపాక గోపాల్ మాదిగ మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ , కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఎదుల్ల ఎల్లయ్య మాదిగ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జిలు.బొజ్జ చిన్న మాదిగ మారుపాక గోపాల్ మాదిగ హాజరై మాట్లాడుతూ " రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన సీఈఈ ఈ పీసీ సర్వే నివేదికలో అక్షరాస్యతలో తీవ్రంగా వెనుకబడిన కులంగా మాదిగలు ఉన్నారని అన్నారు.అందువల్ల మాదిగలకు విద్యా యొక్క ప్రాముఖ్యతను వివరించి అక్షరాస్యతను పెంపొందించడం కోసం మంద కృష్ణ మాదిగ నిర్ణయం తీసుకొని ప్రతి గ్రామాల్లో చైతన్య సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు అందులో బాగంగానే గో టు విలేజ్ ప్రోగ్రాం చేపట్టినట్లు తెలిపారు.ప్రసుత్తం తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతున్నందున 9% రిజర్వేషన్ సదుపాయాలు మాదిగలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఆర్థిక ఇబ్బందులూ, కుటుంబ సమస్యలు మొదలగు ఇబ్బందుల వల్ల మాదిగలు చదువులకు దూరం కావద్దు అని అన్నారు.అత్యంత పేదరికంలో ఉన్న మాదిగలు అభివృద్ధిలోకి రావాలంటే చదువు ఒక్కటే మార్గమని అన్నారు.ఉన్నత చదువుల కోసం అందుబాటులో ఉన్న అన్ని రకాల మార్గాలను ఉపయోగించుకుందాం అని అన్నారు. 30 ఏళ్లు పోరాటం చేసి సాధించిన వర్గీకరణ ఫలాలను అందుకొని ఉన్నత విద్యారంగంలో , ప్రభుత్వ ఉద్యోగాల్లో మాదిగ జాతి రాణించాలని పిలుపునిచ్చారు మాదిగ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నూతన జెండా గద్దెలని నిర్మాణం చేసుకోవాలని కోరారు.జులై 7 న మాదిగ జాతి పండుగగా ఎం ఆర్ పి ఎస్ జెండా పండుగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిరాల రమేష్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శి,కురుమేటి వెంకటరమణ మాదిగ నల్గొండ జిల్లా కార్యదర్శి.పంది సాయిలు మాదిగ ఎమ్మార్పీఎస్ చింతకుంట్ల గ్రామ శాఖ సలహాదారులు.పంది నగేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ , చింతకుంట్ల గ్రామ మాజీ అధ్యక్షులు.ఆదిరాల నరేష్ మాదిగఎమ్మార్పీఎస్ , గుమ్మడవెల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు. దండు మహేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ , పాల్వాయి గ్రామ మాజీ అధ్యక్షులు.మైనం కిషన్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ గుడిపల్లి మండల అధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షాలతో రైతులు కన్నీరు

## తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం

## ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు

హైదరాబాద్, జూన్ 2(వార్తా వేదిక సూర్య):

ఆరుగాలం కష్టపడి పండించిన పసిడిపంట చేతికొచ్చే సమయానికి అన్నదాతను ప్రకృతి పగబట్టి ఆడుకుంటోంది. ఉదయం పూట భగభగ మండుతున్న ఎండలు కమ్మేస్తుంటే.. రాత్రి కాగానే విరుచుకుపడుతున్న కారుమబ్బులు, భయపెడుతున్న ఈదురుగాలులు, అకాల వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాతావరణం పూర్తిగా అతలాకుతలమైంది. పగలు దంచికొడుతున్న ఎండల తీరు ఒకలా ఉంటే రాత్రివేళ ముంచుకొస్తున్న అకాల వర్షాలు రైతన్నల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రకృతి కన్నెర్ర చేయడంతో స్వేదం చిందించి పండించిన ధాన్యం రాశులు కళ్ల ముందే తడిసిపోతుంటే ఆ దృశ్యాలు చూసి కర్షకులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు జిల్లావ్యాప్తంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చిన కర్షకులు చెప్పనలవికాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పగలు రాత్రి కష్టపడి సాధించిన దిగుబడులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. కల్లాల వద్ద, రోడ్ల పక్కన కుప్పలు పోసిన ధాన్యం వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. రోడ్లపైనే వరి కుప్పలు భారీగా పేరుకుపోవడంతో అటు వాహనదారులకు సైతం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.

గత రెండు మూడు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని సాత్నాల, బేలా, జైనథ్, భోరజ్ మండలాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మార్కెట్ కేంద్రాల వద్ద ఆరుబయట నిల్వ ఉంచిన ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు వాగుల్లా ప్రవహించడంతో వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ముఖ్యంగా తాంసి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ ఆరబోసిన జొన్న పంటతో, నిస్సహాయ స్థితిలో ఉన్న రైతులతో కిటకిటలాడుతోంది. కంటికి రెప్పలా కాపాడుకున్న జొన్న కుప్పలు అడపాదడపా కురుస్తున్న వానలకు తడిసిపోతుండటంతో వాటిని పదేపదే ఎండబెట్టుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తూ అలిసిపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడానికి ప్రధానంగా గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరత కారణమని స్పష్టమవుతోంది. నిండిన బస్తాలను తరలించేందుకు లారీలు సకాలంలో రాకపోవడం, తూకాలు వేసేందుకు తగినంత మంది కూలీలు దొరకకపోవడంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం పదిహేను ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు.. ఇప్పటి వరకు సుమారు రెండు లక్షల క్వింటాళ్ల వరిని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకపోవడంతో వారం రోజులు గడిచినా రైతుల నిరీక్షణ యథాతథంగా కొనసాగుతూనే ఉంది.

బస్తాల కొరత అన్నదాతల పాలిట పెను శాపంగా మారింది. క్షణం క్షణం మారుతున్న వాతావరణ పరిస్థితులు, అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతుల సహనాన్ని తీవ్రంగా పరీక్షిస్తున్నాయి. పగలు ఎండకు ఎండుతూ, రాత్రి వానకు తడుస్తూ దిక్కుతోచని స్థితిలో ఉన్న కర్షకులు చివరికి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. వాన ఎప్పుడు ముంచుకొస్తుందో, గాలి దుమారం ఎప్పుడు కమ్ముకొస్తుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించాలని వారు వేడుకుంటున్నారు. లారీలు, గోనెసంచులు తగినన్ని అందుబాటులో ఉంచి, నిబంధనలు సడలించి తడిసిన పంటను సైతం వెంటనే కొనుగోలు చేసి తమను తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# భారత్‌లో ఎబోలా టెన్షన్..

## ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి

## అప్రమత్తమైన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ,జూన2(వార్తా వేదిక సూర్య)

కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్'గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు.గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

## పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

## కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు

## చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన

## 'హోర్ముజ' జలసంధిని పూర్తిగా మూసివేత!!

న్యూఢిల్లీ,జూన2(వార్తా వేదిక సూర్య):

పెశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నిమ్ నివేదించింది.ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది.దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి పథంలో తెలంగాణ

## అమరుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

## ఆవిర్భావ వేడుకల్లో మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం,జూన2(వార్తా వేదిక సూర్య)

ప్రజాపాలనతో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అమరుల త్యాగాల పునాదులు విద తెలంగాణ అవతరించిందని తెలిపారు. అమరుల త్యాగాల స్ఫూర్తిగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనను అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

సందర్భంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో జాతీయ జెండాను మంత్రి తుమ్మల ఆవిష్కరించారు. జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సశ్యశ్యామలంగా మారేలా సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో ఉద్యాన పంటల సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్ర స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. దేశానికే తలమానికంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యనివర్సిటీ కొత్తగూడెంలో స్థాపించామని ప్రస్తావించారు. ప్రతి రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసి ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేశామని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి పారిశ్రామిక ప్రగతి కోసం రహదారులు నిర్మిస్తున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. భద్రాచలం రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యం ఉండేలా రైల్వే కనెక్టివిటీ కోసం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదన చేశామని అన్నారు. కొత్తగూడెంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కోసం కేంద్రప్రభుత్వం మార్గదర్శకాలు పాటిస్తామని చెప్పారు. కొత్తగూడెం పట్టణం మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయడంతో అభివృద్ధి బాటలో పయనిస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# తెలంగాణను అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

## ఆవిర్భావ వేడుకల్లో మంత్రి వివేక విమర్శలు

మెదక్,జూన2(వార్తా వేదిక సూర్య):

జిల్లాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న శంకరంపేట్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి అమర వీరుల స్తూపం దగ్గర నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు అమరవీరుల గుర్తు చేసుకుంటూ ప్రదదర్శించిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ ఎస్ పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు జేశారని అన్నారు. కమిషన్ల కోసమే లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని విమర్శించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవం సంబురాలు ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి జెండావిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అంతకు ముందు గన్ పార్కు దగ్గర అమర వీరుల స్తూపానికి నివాళులర్పించారు సీఎం రేవంత్ రెడ్డి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో? మంత్రులు, అధికారులు, ప్రజలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ ఆటాపాటలతో సంబురాలను జరుపుకున్నారు.

## వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే ఉరివేయడమే



మోత్కూరు, జూన్ 02 ( వార్త వేదిక సూర్య): వ్యవసాయమోటర్లకు మీటర్లు పెట్టడంఅంటే తెలంగాణ రైతులకు ఉరివేయడమేనని మదర్ డైరి డైరెక్టర్ బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు రచ్చ లక్ష్మినర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రైతులను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కంటికిరెప్పలా కాపాడుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీరు పాలుచేస్తున్నదని విమర్శించారు.మోటర్లకు మీటర్లుపెట్టడంఅంటే ఉచిత కరెంట్ ను బంద్ చేసే కుట్రలో భాగమే అన్నారు.ప్రధాని మోడీ ,ఏపీ సీఎం చంద్రబాబు కనుసన్నుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తూ తెలంగాణరాష్టాన్ని సర్వ నాశనం చేయాలని ప్రయత్నంచేస్తే బి.ఆర్.ఎస్ పక్షాన ఊరుకోబోమన్నారు. కెసిఆర్ కేటీఆర్ నాయకత్వంలో రైతులకు అన్యాయంపై మరో ఉద్యమాన్ని నడిపి తెలంగాణ రైతులను కాపాడుకుంటామన్నారు. దొంగకు తాళంఇస్తే దోచుకున్నట్లే. తెలంగాణను రేవంత్ ప్రభుత్వం దోచుకుంటున్నదన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి.మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్.పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జంగ శ్రీను. గజ్జిమల్లేష్. నాయకులు కొండ సోంమల్లు.దాసరి తిరుమలేష్. బయ్యనిపిచ్చయ్య. రాంపాకనాగయ్య సుల్తాన్ స్వామి.గిరగానిశ్రీను.మలిపెద్ది మల్లారెడ్డి.కంచర్ల క్రాంతికుమార్. రమేష్.జిట్ట సాయికుమార్.శోభన్ బాబు.వర్రేరాములు పొన్నెబోయిన మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అడ్మిషన్ల పరంపర



మోత్కూరు, జూన్ 02 ( వార్తా వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రవేశం పొందేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వచ్చిన పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను బడిలో చేర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విలువలతో కూడిన విద్య అందుతుందని ప్రైవేట్ పాఠశాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఏ.ఏ.పీ.సి చైర్మన్ దబ్బేటి శైలజ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మన జిల్లా పరిషత్ పాఠశాల అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని ఈ సంవత్సరం కూడా 100 పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 564 మార్కులతో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని మండల టాపర్ గా నిలిచి త్రిబుల్ ఐటీ బాసరకి ఎంపికయ్యారని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్ కే శ్రీనివాస్ డి.వెంకటయ్య రామకృష్ణ తొర్ర ఉప్పలయ్య,ఏ.వెంకటాచారి డి.మంజుల ప్రవీణ్ జి.రవి సుధీర్ కుమార్ జె.రవికుమార్ ఆర్.వెంకటాచారి ఎం.జయశ్రీ విమలమ్మ వెంకటేశ్వర్లు ఇ.శంకర్ బి.లింగయ్య వెంకటరమణ అశోక్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వానించారు.. అవమానపరిచారు..

- తహశీల్దార్ పై ప్రజా ప్రతినిధులు నాయకులు ఆగ్రహం



మోత్కూరు జూన్ 02 ( వార్త వేదిక సూర్య ): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ ఉంటుందని, తహశీల్దార్ స్థానిక ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ఆహ్వానించి 8:20 గంటలకే జెండాను ఆవిష్కరించారని స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అన్నారు. మంగళవారం ఈ విషయాన్ని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జ్యోతితో ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు సమావేశమై ఆమెను నిలదీశారు. తమను జెండా ఆవిష్కరణకు ఆహ్వానించి ,అవమాన పరచాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ సమయం వేళలు మార్చినట్లయితే వాట్సాప్ గ్రూప్ లలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. భవిష్యత్ ఇకపై ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే సహించేదే లేదని హెచ్చరించారు. ఈ అంశంపై తహశీల్దార్ జ్యోతి ప్రజాప్రతినిధులు, నాయకులతో మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఉన్నందున కలెక్టర్ ఆదేశాలు అనుసరించి 8:20 గంటలకు జెండాను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని రాజు, కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య,గనగాని శైలజ నర్సింహా, లోక్ సత్తా జిల్లా ఉపాధ్యక్షులు తీపి రెడ్డి సోమిరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, మండల నాయకులు తాడూరి లక్ష్మీ నర్సయ్య, పులకరపు మల్లేశం, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య, బందెల రవి ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు



భువనగిరి రూరల్ /జూన్ 2/వార్త వేధిక సూర్య:– తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో



జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరవీరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు మరియు సుదీర్ఘ పోరాట ఫలితంగా ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం బతుకమ్మ వంటి సాంప్రదాయ పండుగలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, తెలంగాణ యాసకు ప్రత్యేక గౌరవం దక్కిందని తెలిపారు.అదేవిధంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి రాష్ట్ర సాధనకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర జాతిపిత కేసీఆర్ సేవలను ఈ సందర్భంగా స్మరించారు. దాదాపు ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు కలలుగన్న ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేశారని, "కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో" అనే నినాదంతో ఉద్యమాన్ని ముందుకు నడిపించి తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేశారని తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరవకూడదని, భవిష్యత్ తరాలకు వారి పోరాట స్ఫూర్తిని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గ్రామ అభివృద్ధి, ముఖ్యంగా విద్యా రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన తెలిపారు. తమ సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో గతంలో 54 మంది మాత్రమే ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 87 మందికి చేరడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, మౌలిక వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దామని, మరింత విస్తృత స్థాయిలో అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ స్థలాభావం కారణంగా ప్రస్తుతం ఉన్న భవనాన్నే అన్ని హంగులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి ఆదర్శ విద్యా సంస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా తాజ్‌పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ కలిసి పనిచేస్తే గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆరోగ్య భద్రత రీత్యా వారికి శానిటైజర్ లు, మాస్కులు, గ్లౌస్ లు, మాస్కులు, సబ్బులు తదితర వస్తువులు అందజేయడం జరిగింది....ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్‌కే గాలిబ్ యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్‌కే హైమద్, పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు వరిగంటి రమేష్, వరిగంటి వేణు, రాంపల్లి నాగరాజు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ అవతరణ దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై అశోక్!

మోటకొండూరు, జూన్ 02 (వార్త వేధిక సూర్య):– తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మోటకొండూరు మండల కేంద్రంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో మోటకొండూరు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వెన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ సిబ్బంది గౌరవ వందనం (సెల్యూట్) సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాల ఫలమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమన్నారు. ఎందరో ఉద్యమకారుల బలిదానాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్య ప్రజలకు తక్షణ న్యాయం జరిగేలా సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి, మండల ప్రజలకు ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

వలిగొండ : జూన్ 2 ( వార్తా వేదిక సూర్య ) వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ గౌడ్, చిలుకూరి సత్తిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్, జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక చొరవతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కొందరి స్వార్థపు కుట్రలతో కుటుంబ పాలనలో మభ్యపెట్టారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కేకే కమిటీని వేసి ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పదని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కదిరేణి స్వామి, బొడిగె సుదర్శన్, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పోలేపాక జానకి రాములు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, వార్డు మెంబర్లు బల్గూరి నరేష్, కూర శ్రీనివాస్, రెడ్డి,పీ.అరుంధతి, దంతూరి అరుణ్, మైసొల్ల మాధవి, శీలం ఇందిర, ఐటి పాముల పుష్పమ్మ, దండ మల్లికార్జున్, పల్లెర్ల రాంచందర్, ధనంజయ, సుంకి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

రామన్నపేట, (వార్తా వేదిక సూర్య )జూన్ 2 రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. సబిత గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వి. రత్న కుమారి ద్వితీయ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ శ్రీ డి. సత్తయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం.ఏ. మజీద్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్. శ్రవణ్ కుమార్ న్యాయవాదులు, పోలీసు శాఖ అధికారులు, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకుంటూ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.





## విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

మోత్కూరు, జూన్ 02 ( వార్త వేదిక సూర్య),: విద్యార్థులకు బాల్యంనుండే దంత సంరక్షణ అలవాటు చేయడంవల్ల మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యావంతంగా ఎదుగుతారని డాక్టర్ రిషి కమల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాలడుగు ఎంపీ యుపిఎస్ పాఠశాలలో డాక్టర్లు రిషికమల్ రెడ్డి, భరత్ రెడ్డి, అమిత్ రాజ్ ల సహకారంతో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల కోసం ఉచిత వైద్యం శిబిరం నిర్వహించారు. ఈ పాఠశాల సంవత్సరం పాటు ఉచితంగా దంత వైద్యం అందించనున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి తెలిపారు . అనంతరం డాక్టర్ల సహకారంతో ప్రతి విద్యార్థికి 4 బ్రష్లు,8 పేస్టు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రిషి శ్రీ కమల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంతటి భగవంతు, ఏ ఏ పీ సి చైర్మన్ శైలజ, ఉపసర్పంచ్ దడిపల్లి సైదులు, ప్రధానోపాధ్యాయులు మాజీ సర్పంచ్ యాదయ్య, వార్డుసభ్యులు, యువకులు, మహిళ సంఘ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్ సర్పంచ్ భగవంత్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 2 సంచిక : 14
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
బుధవారం,
జూన్, 3, 2026

# రైతు పక్షపాతి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**- వర్టూరులో ఐలన్న చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసిన అన్నదాతలు!**

మోటకొండూరు, జూన్ 02 (వార్త వేదిక సూర్య):- "రైతు అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది" అనే లక్ష్యంతో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చిత్రపటానికి మోటకొండూరు మండల పరిధిలోని వర్టూరు గ్రామ ప్రజలు, రైతాంగం ఘనంగా పాలాభిషేకం చేశారు. వర్టూరు గ్రామంలో నూతనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయించి, వడ్ల కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయించినందుకు కృతజ్ఞతగా మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రైతులు మాట్లాడుతూ.. గతంలో ధాన్యం అమ్ముకోవడానికి పక్క ఊర్లకు, మార్కెట్లకు తిరిగి రవాణా ఖర్చులు భరిస్తూ కాలయాపన చేయాల్సి వచ్చేదన్నారు. కానీ, ఈసారి ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ప్రత్యేక చొరవతో వర్టూరులోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు కావడంతో స్థానికంగానే పంటను విక్రయించుకునే అవకాశం లభించిందన్నారు. వడ్ల కొనుగోలు ప్రక్రియను ఎక్కడా తూకాలలో తేడాలు లేకుండా అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నకు, ప్రభుత్వ అధికారులకు, ఐకేపీ, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి ఇలాంటి కార్యక్రమాలు



మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టికొప్పుల సరితా మచ్చేందర్ , ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, వీఓఏ , వీఓ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు మరియు గ్రామ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపరాజు పల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



వలిగొండ :జూన్ 2 (వార్తా వేదిక సూర్య ) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో కోమటిరెడ్డి పద్మా రెడ్డి - వనజ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి సలిగంజి పృథ్వీ మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరాశ్రయులకు శాశ్వత నివాస సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని అర్హులందరికీ ఇళ్లను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పీ నవనీత, కారోబార్ వనం జనార్ధన్, సలిగంజి బిక్షపతి, చిల్లర స్వామి ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లిలో అట్టహాసంగా 'బడిబాట' కార్యక్రమం

**- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది**
**- హెచ్ఎం మంజుల, సర్పంచ్ జయమ్మ**

మోటకొండూరు, జూన్ 02 (వార్త వేదిక సూర్య):- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో "బడిబాట" కార్యక్రమాన్ని మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. కాటేపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు (హెచ్ఎం) మంజుల, సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్,స్కూల్ చైర్మన్ ఎమ్మె కీర్తన కృష్ణ కలిసి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



హెచ్ఎం మంజుల మరియు సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ మరియు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందుతుందని, కాబట్టి తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి పాఠశాలల బలోపేతానికి సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి బడిబాటపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ విద్యా చైతన్య కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శంకర్, లావణ్య, నిరోష, ఉప సర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్, మైనార్టీ సెల్ నాయకులు ఎమ్.ఏ. రహీం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి, మేహరాజ్, ప్రదీప్ మరియు పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తికి గుర్తింపు.. గాదె నరేందర్‌రెడ్డికి సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 2/వార్త వేధిక సూర్య :- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గాదె నరేందర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా, మూడుసార్లు రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన తెలంగాణ సాధన కోసం అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో ఇబ్బందులు, కేసులను ఎదుర్కొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాదె నరేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్‌తో పాటు ఉద్యమ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

**- జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు**

మోటకొండూరు, జూన్ 02 (వార్త వేదిక సూర్య):- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని పెద్దబావి (చకంపల్లి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై, మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అక్కడ చేరిన ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, చిన్నపిల్లలు అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు మాట్లాడుతూ.. అమరవీరుల బలిదానాలు, తెలంగాణ ఉద్యమకారుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే నేడు మన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పెద్దబావి (చకంపల్లి) గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి, ఆదర్శవంతమైన ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేదకూ అందేలా నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామ ప్రజలకు, పెద్దలకు ఆమె తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో గ్రామ వార్డు సభ్యులు, వీఓఏ , గ్రామ పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ పెద్దలు మరియు మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ సిబ్బందికి శానిటేషన్ కిట్స్ అందజేత



మోత్కూరు, జూన్ 02 ( వార్త వేదిక సూర్య): మండలంలోని సదర్శాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ మునుకుంట్ల నీలకంఠం ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి శానిటేషన్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ వినోద్, వార్డు సభ్యులు దొండ శ్రీశైలం, ఆశా వర్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ కలిసిన చైర్ పర్సన్ స్వప్న

మోత్కూరు, జూన్ 02 ( వార్త వేదిక సూర్య): మున్సిపల్ కమీషనర్ నూతన బాధ్యతలు స్వీకరించిన గోలు కొండ నర్సయ్య ను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం సప్న సోమ నర్సయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.



# యాదగిరి నరసింహుని దర్శించుకున్న ప్రముఖులు





యాదగిరిగుట్ట జూన్ 02 (వార్త వేదిక సూర్య) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం అవినాష్ కుమార్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, పాట్నా హైకోర్టు జడ్జి అనిల్ కుమార్ సింహ దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వయంభు నరసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు స్థానాచార్యులు కాండూరి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో భవాని శంకర్ స్వామివారి చిత్రపటాన్ని, లడ్డు, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు లక్ష్మణాచార్యులు, మంగళగిరి నరసింహామూర్తి తదితరులు ఉన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**